

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY భద్రాద్రి కొత్తగూడెం BHADRADRI KOTHAGUDEM
1
శుక్రవారం, 26 ఏప్రిల్ 2024



ఖమ్మంలో నామినేషన్‌కు ర్యాలీగా తరలివెళ్తున్న రఘురాంరెడ్డి, మంత్రులు తుమ్మల, పొంగులేటి, ఎంపీ రేణుకాచౌదరి, ఎమ్మెల్యేలు



మంత్రి తుమ్మల, ఎంపీ రేణుకాచౌదరి, ఎమ్మెల్యే కూనంనేని, రాందాస్‌నాయక్‌ల సమక్షంలో నామినేషన్ దాఖలు చేస్తున్న రఘురాంరెడ్డి

గెలుపు కాదు..
మెజారిటీయే ముఖ్యం

- అసెంబ్లీ ఎన్నికల కంటే ఈ సారి మరింత మెజారిటీ సాధించాలి
- అందరి నిర్ణయం మేరకే రఘురాంరెడ్డి ఎంపిక
- మంత్రులు తుమ్మల, పొంగులేటి, ఎంపీ రేణుకాచౌదరి
- అగ్రనాయకులు వెంటరాగా రఘురాంరెడ్డి నామినేషన్ దాఖలు
- మండే ఎండలోనూ నగరంలో ఉత్సాహంగా సాగిన ర్యాలీ
- పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు
- హాజరైన వామపక్షాల నేతలు కూనంనేని, పోతినేని

ఖమ్మం, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు ముఖ్యం కాదు.. భారీ మెజారిటీ తేవడమే ముఖ్యమని అందరి అభిప్రాయం మేరకే ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గ అభ్యర్థిగా రఘురాంరెడ్డిని ఎంపిక చేయడం జరిగిందని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి పేర్కొన్నారు. ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి నామినేషన్ అనంతరం గురువారం కలెక్టరేట్ వద్ద మీడియా సెంటర్‌లో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

రాష్ట్రంలో పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్‌ను ఓడించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెచ్చుకుని రేవంత్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకున్నాం. అలాగే దేశంలో పదేళ్ల అధికారంలో ఉన్న బీజేపీని ఓడించి రాహుల్‌ను ప్రధానిని చేసుకోవాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ఖమ్మం, మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు కృషిచేస్తామన్నారు.

మంత్రి తుమ్మల ప్రసంగిస్తూ కాంగ్రెస్ పార్టీకి రామసహాయం సురేందర్‌రెడ్డి కుటుంబానికి ఎంతో అనుబంధం ఉందని, అందరి అభిప్రాయం మేరకే మాజీ ఎంపీ సురేందర్‌రెడ్డి కుమారుడు రఘురాంరెడ్డికి అధిష్టానం టికెట్ ఇచ్చిందని, అసెంబ్లీ ఎన్నికల్లో కంటే లోక్‌సభ ఎన్నికల్లోనే భారీ మెజారిటీతో కాంగ్రెస్‌ను గెలిపించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కేంద్రమంత్రిగా, ఎంపీగా, రాజ్యసభ సభ్యురాలిగా రేణుకాచౌదరి ఎంతో కృషిచేశారని, అదే స్ఫూర్తితో రఘురాంరెడ్డి కూడా ఖమ్మం జిల్లా సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని కోరారు. పార్లమెంట్‌లో రాజ్యసభ సభ్యురాలిగా రేణుకాచౌదరి ఎన్నికై ఉన్నందున, ఎంపీలుగా రఘురాంరెడ్డి, బలరాం నాయక్‌లు గెలిస్తే ముగ్గురు ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్ర సమస్యల పరిష్కారానికి కృషిచేయాలన్నారు. రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ త్యాగాలకు నిదర్శనమని, కాంగ్రెస్ అధికారంలో ఉన్నా ప్రధానులుగా ఎన్నికయ్యే పరిస్థితి ఉన్నా, వారు పదవులు తీసుకోకుండా మన్మోహన్‌సింగ్‌కు అవకాశం కల్పించారని ఇండియా కూటమి పక్షాన ఈసారి రాహుల్‌ను ప్రధానిని చేసేందుకు మంచి మెజారిటీతో గెలిపిద్దామన్నారు.

కేంద్ర మాజీమంత్రి, ఎంపీ రేణుకాచౌదరి మాట్లాడుతూ అధిష్టానంతోపాటు జిల్లా ఎమ్మెల్యేల

మిగతా 2వ పేజీలో...



2

నేను పక్కా లోకల్...
కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి



2

ముగిసిన నామినేషన్ల ఘట్టం
మొత్తం 56 మంది దాఖలు

గుండె పగిలిన
గోవిందాపురం(ఎల్)

- రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురి మృతి
- సూర్యాపేట జిల్లా కోదాడ వద్ద ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన కారు
- మొక్కు తీర్చుకోవడానికి విజయవాడకు వెళ్తుండగా ఘటన



ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన కారు

2

మొక్కు తీర్చుకోవడానికి తాము నమ్ముకున్న దైవసన్నిధికి వెళ్తున్న ఆ కుటుంబానికి అది తిరిగిరాని ప్రయాణమైంది. దైవ దర్శనానికి వెళుతున్న వారిని మార్గమధ్యంలోనే మృత్యువు కబళించింది. సూర్యాపేట జిల్లా కోదాడ సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు మృతి చెందారు. వారిలో ఖమ్మం జిల్లాకు చెందిన నలుగురు ఉండటం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. - బోనకల్




సొంతగూటికి మాజీ మంత్రి సంబాని
నేడు గాంధీభవన్‌లో కాంగ్రెస్‌లోకి...

2

రెడ్ అలర్ట్
మండుతున్న ఎండలు
అల్లాడుతున్న జనం





నేను పక్కా లోకల్...

- చేగొమ్మ స్వస్థలం.. ఖమ్మంలో ఇల్లు వుంది..
- అవకాశం ఇచ్చి గెలిపిస్తే అభివృద్ధిని చేతల్లో చూపిస్తా
- ఖమ్మం కాంగ్రెస్ లోక్‌సభ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి



ఖమ్మం, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): 'నేను ఖమ్మానికి కొత్త కాదు.. మాది కూసుమంచి మండలం చేగొమ్మ గ్రామం.. నేను లోకల్..' అని ఖమ్మం కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం అభ్యర్థిగా నామినేషన్ వేసిన అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. అందరి అభిప్రాయం మేరకు కాంగ్రెస్ అధిష్ఠానం తనను అభ్యర్థిగా ఎంపిక చేసిందని, ఇందుకు ముఖ్యమంత్రికి, ఉపముఖ్యమంత్రికి, మంత్రులకు, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు. చేగొమ్మలో తమ భూములు అందరికీ ఇచ్చామని, ఖమ్మంలో ఇల్లు కూడా ఉందని, మరిపెడలో ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్‌కు భూములు దానం చేశామని తెలిపారు. మొదటి నుంచీ తమది రాజకీయ కుటుంబం అని గుర్తు చేశారు.

మోదీ పాలనలో గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచారని, రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఇవ్వలేదని, ఆరోపించారు. అయోధ్య రామాలయం పేరుతో ఓట్లు అడుగుతున్నారని, తాము కూడా తమ ఊరిలో రామాలయం కట్టించామని, తన పేరులోనే రామసహాయం ఉందని గుర్తు చేశారు. బీజేపీకి ఓటువేయడమే వృథా అన్నారు. బీఆర్ఎస్ పాలన అంతా అవినీతిమయమని, కాళేశ్వరం, ధరణి ఫెయిల్ అని, ఇళ్లస్థలాలు, ఎగ్జామ్స్ ఫెయిల్, పదేళ్లలో ఏమీ చేయలేదని, ఐదేళ్లుగా బయటకు రాని కేసీఆర్ ఇప్పుడు ఓట్ల కోసం ప్రజల్లో తిరిగేందుకు వస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ 150 రోజుల పాలనలోనే ఆరు గ్యారంటీలకు ఐదు గ్యారంటీలు అమలు చేశారని, కేంద్రంలో కూడా కాంగ్రెస్ వస్తే 25 గ్యారంటీలు అమలు చేసి చూపిస్తామన్నారు. ఖమ్మం నియోజకవర్గ ప్రజలు ఓటేసి గెలిపించి ఇక్కడ సేవ చేసేందుకు అవకాశం ఇవ్వాలని మాటల్లో కాదు చేతల్లో చూపిస్తానన్నారు.

సొంతగూటికి మాజీ మంత్రి సంబాని

- నేడు గాంధీభవన్‌లో కాంగ్రెస్‌లోకి...



సత్తుపల్లి, ఏప్రిల్ 25: మాజీ మంత్రి సంబాని చంద్రశేఖర్ తిరిగి సొంత గూటికి చేరనున్నారు. శుక్రవారం గాంధీ భవన్‌లో చేరికల కమిటీ బాధ్యులు జగ్గారెడ్డి, కోదండరెడ్డి, మహేష్‌కుమార్‌గౌడ్‌ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో తన అనుచరులతో చేరనున్నారు. గత ఎన్నికల సమయంలో పలు కారణాలతో కాంగ్రెస్‌ను వీడి ఇతర పార్టీల్లో చేరిన వారిని ఘర్ వాపసీ పేరుతో తిరిగి పార్టీలో చేర్చుకోవాలని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయించటంతో సంబాని కూడా తిరిగి సొంత పార్టీలో చేరబోతున్నారు. అయిదు దశాబ్దాలపాటు కాంగ్రెస్ పార్టీలో పని చేసిన సంబాని చంద్రశేఖర్ పాలేరు నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించారు. పలు పర్యాయాలు మంత్రిగా పని చేశారు.

2009లో నియోజకవర్గాల పునర్విభజన సందర్భంగా పాలేరు జనరల్ సీటుగాను, సత్తుపల్లి ఎస్సీ రిజర్వుడు స్థానం కావటంతో ఆయన సత్తుపల్లి నుంచి 2009, 2014లలో పోటీ చేసి పరాజయం పొందారు. 2018లో మహాకూటమిలో భాగంగా సత్తుపల్లి నియోజకవర్గం టీడీపీకి కేటాయించటంతో అప్పటి టీడీపీ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్యకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కాగా, గత అసెంబ్లీ ఎన్నికల్లో సత్తుపల్లి నుంచి పోటీ చేయాలని భావించినా కాంగ్రెస్ అధిష్ఠానం ఆయనను కాదని డాక్టర్ మట్టా రాగమయిని అభ్యర్థిగా ప్రకటించింది. ఏఐసీసీ సభ్యుడు, పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు అయిన తనతో కనీసం సంప్రదించకుండా సత్తుపల్లి కాంగ్రెస్ అభ్యర్థిని ప్రకటించటం పట్ల సంబాని తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. అనుచరుల వత్తిడి మేరకు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. అనంతరం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆహ్వానం మేరకు ఆ పార్టీలో చేరారు. ఏఐసీసీ నాయకుల నిర్ణయం మేరకు సంబాని చంద్రశేఖర్ శుక్రవారం సొంత గూటికి చేరుతున్నారు. ఈ విషయాన్ని ఆయన ధ్రువీకరించారు.

ముగిసిన నామినేషన్ల ఘట్టం

- అఖరి రోజు 25 నామినేషన్లు
- మొత్తం 56మంది అభ్యర్థులు
- 72సెట్ల నామినేషన్ల దాఖలు
- నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి



నామినేషన్ వేసేందుకు వెళ్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి

ఖమ్మం కలెక్టరేట్, ఏప్రిల్ 25: లోక్ సభ ఎన్నికల తొలిఘట్టం నామినేషన్ల సందడి ముగిసింది. గురువారం చివరి రోజున మధ్యాహ్నం 3 గంటలకు ఈ కార్యక్రమాన్ని ముగించినట్లు రిటర్నింగ్ అధికారి వీపీ గౌతమ్ తెలిపారు. చివరి రోజు అభ్యర్థులు కోలాహలంగా నామినేషన్ల కార్యక్రమానికి తరలివచ్చారు. ప్రధాన పార్టీ కాంగ్రెస్ నుంచి అభ్యర్థిగా రామసహాయం రఘురాం రెడ్డి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, రేణుకా చౌదరి, ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, బాదావత్ రాందాస్‌నాయక్, మట్టా రాగమయి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, సీపీఎం నాయకులు పోతినేని సుదర్శన్ తదితరులతో కలిసి వచ్చి తన నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. తొలుత కాల్వొడ్డు నుంచి 11.30 గంటలకు భారీ ర్యాలీగా నామినేషన్ కార్యక్రమానికి తరలివచ్చారు. మొత్తంగా చివరి రోజున 16 మంది అభ్యర్థులు 21 నామినేషన్లను దాఖలు చేశారు. నామినేషన్ సమర్పించిన అభ్యర్థులతో రిటర్నింగ్ అధికారి వీపీ గౌతమ్ ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు రిటర్నింగ్ అధికారి ఆదర్శ్ సురభి, స్వీప్ నోడల్ అధికారి కొండపల్లి శ్రీరాం, ఎన్నికల తహసీల్దారు రాళ్లబండి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

56 మంది 72 నామినేషన్లు

నామినేషన్లు గురువారం ముగిసే సమయానికి మొత్తంగా 56 మంది అభ్యర్థులు 72 సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. ఈ నెల 18న తొలిరోజున ఒకటి, 19న రెండో రోజు ఒకటి, మూడో రోజు 20న ఇద్దరు అభ్యర్థులు రెండు నామినేషన్లు దాఖలు చేశారు. 21న ఆదివారం సెలవు కావడంతో నామినేషన్లను స్వీకరించలేదు. నాల్గో రోజు 22న ఏడుగురు వ్యక్తులు 11 నామినేషన్లు దాఖలు చేశారు. 23న 9 మంది అభ్యర్థులు 12సెట్ల నామినేషన్ దాఖలు చేశారు. 24న 14 మంది అభ్యర్థులు 20 నామినేషన్లు దాఖలు చేయగా చివరి రోజున 22 మంది అభ్యర్థులు 25 సెట్ల నామినేషన్లు వేశారు.

బీజేపీ అభ్యర్థిగా తాండ్ర వినోద్‌రావు మొత్తం నాలుగు సెట్లు, బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు నాలుగు సెట్లు, కాంగ్రెస్ అభ్యర్థిగా రఘురాం రెడ్డి కూడా నాలుగు సెట్ల నామినేషన్‌ను దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పోట్ల నాగేశ్వరరావు, రాయల నాగేశ్వరరావు, ఉల్లెంగుల యాదగిరిలు కూడా మూడుసెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. స్వతంత్ర్య అభ్యర్థులు ఒకరిద్దరు తప్ప అంతా ఒక్కో నామినేషన్ దాఖలు చేశారు.

నేడు నామినేషన్ల పరిశీలన

నామినేషన్ల ఘట్టం ముగిసిన నేపథ్యంలో శుక్రవారం అందిన నామినేషన్లను స్క్రూటినీ చేయనున్నారు. వేసిన నామినేషన్లు సక్రమంగా ఉన్నాయా లేదా, నిబంధనల ప్రకారం అన్ని గడీలను నింపారా లేదా, నామినేషన్‌కు దఖలు పరచాల్సిన ధ్రువీకరణ పత్రాలు జత చేశారా లేదా అని అధికారులు పరిశీలించనున్నారు. వీటితో పాటు పార్టీ అందించిన బీఫారం, అఫిడవిట్‌ను అందించారా లేదా అనే విషయాలను రిటర్నింగ్ అధికారి సమక్షంలో నామినేషన్లను నిశితంగా పరిశీలిస్తారు. ఆ తర్వాత నిబంధనల ప్రకారం లేని నామినేషన్లను అధికారులు తిరస్కరించనున్నారు.

మానుకోటలో 29మంది అభ్యర్థులు..

- 56 సెట్ల నామినేషన్లు దాఖలు
- చివరిరోజు అత్యధికంగా 24నామినేషన్లు

మహబూబాబాద్, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ గురువారంతో ముగిసింది. మొత్తం 29 మంది అభ్యర్థులు 56సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. చివరి రోజు 17మంది అభ్యర్థులు 24 సెట్ల నామినేషన్ పత్రాలు సమర్పించారు. చివరిరోజు బీజేపీ నుంచి అజ్మీరా సీతారాంనాయక్ మరోసెట్ నామినేషన్ పత్రాలు సమర్పించారు. సిట్టింగ్ ఎంపీ, బీఆర్ఎస్ అభ్యర్థి మాలోతు కవిత మరో రెండు సెట్ల నామినేషన్ పత్రాలు అందించారు. వీరంతా మహబూబాబాద్ కలెక్టరేట్‌లో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్‌కు తమ నామినేషన్ పత్రాలను అందజేశారు. వారం రోజుల్లో అత్యధికంగా చివరిరోజు నామినేషన్‌లు దాఖలయ్యాయి. శుక్రవారం నామినేషన్ పత్రాల పరిశీలన చేస్తారు. ఉపసంహరణకు 29వరకు అవకాశం ఉంది.

మీ దగ్గర డబ్బుల్లేవంటే చెప్పండి..

- మా నిధులతో రహదారికి ప్యాచ్ వర్కులు చేయిస్తాం
- ఏపీ ఆర్అండ్‌బీ సీఈతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- యటపాక-కన్నాయిగూడెం మధ్య రహదారి దుస్థితిపై అసంతృప్తి

భద్రాచలం, ఏప్రిల్ 25: "మీ దగ్గర డబ్బుల్లేవంటే చెప్పండి.. మా ప్రభుత్వంతో మాట్లాడి అధ్వానంగా ఉన్న యటపాక-కన్నాయిగూడెం రహదారిలో ప్యాచ్ వర్కులు చేయిస్తాం" అని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఏపీ ఆర్అండ్‌బీ సీఈ శ్రీనివాసరెడ్డితో పేర్కొన్నారు. ఇటీవల భద్రాద్రి జిల్లా దుమ్ముగూడెం మండల పర్యటనకు వెళ్లిన మంత్రి తుమ్మల ఈ మార్గంలో ఏపీ పరిధిలోని యటపాక-కన్నాయిగూడెం మధ్య రహదారి పలుచోట్ల అత్యంత అధ్వాన స్థితిలో ఉండటంతో తీవ్ర అసహనం, అసంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో మంత్రి తుమ్మల ఈ రహదారి విషయమై ఏపీలోని ఆర్ అండ్‌బీ సీఈ శ్రీనివాసరెడ్డితో ఫోన్లో మాట్లాడారు. నిత్యం వేలాది ఇమంది భక్తులు, ఏజెన్సీవాసులు రాకపోకలు సాగించే ఈ రహదారి అధ్వానంగా ఉన్నా ఎందుకు మరమ్మతులు చేయడం లేదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ "మీ దగ్గర డబ్బులు లేకపోతే.. మా ప్రభుత్వంతో మాట్లాడి ప్యాచ్ వర్క్ చేయిస్తాం" అని పేర్కొన్నారు. ఈ విషయంపై రెండు రోజుల్లో తనకు స్పష్టత ఇవ్వాలని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.

ఇదిలా ఉండగా గతంలో తాను ఆర్అండ్‌బీ మంత్రిగా ఉన్నప్పుడే భద్రాచలం నుంచి లొట్టిపిట్టగండి వరకు రహదారి వేశామని, అనంతరం ఏపీ అధికారులు కనీసం ఈ రహదారి మరమ్మతు పనులు సైతం చేపట్టకపోవడం పట్ల మంత్రి తుమ్మల అసహనం వ్యక్తం చేసినట్లు తెలిసింది.

గెలుపు కాదు.. మెజారిటీయే ముఖ్యం

(5వ పేజీ తరువాయి)

నిర్ణయం మేరకు రఘురాంరెడ్డిని ఎంపిక చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ఎంపీలు ఎక్కువమంది గెలిస్తే రాష్ట్రానికి సంబంధించిన నిధులు, హక్కులు సాధిస్తామని తెలిపారు. ప్రదాని మోదీ మహిళల మంగళసూత్రాలను కాంగ్రెస్ లాక్కొంటుందని హేళనగా మాట్లాడడం బాధాకరమని, మంగళసూత్రాల విలువ ఆయనకేం తెలుసన్నారు.

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం గాడి తప్పిందని, ప్రజల్లో చిచ్చుపెట్టి బీజేపీ లబ్ధి పొందాలని చూస్తుందన్నారు.

సీపీఎం రాష్ట్ర సహాయ కార్యదర్శి పోతినేని సుదర్శన్, ఎమ్మెల్యేలు రాగమయి, జారే ఆదినారాయణ, రాందాస్‌నాయక్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ తదితరులు ప్రసంగిస్తూ ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గంలో కాంగ్రెస్‌ను భారీ మెజారిటీతో గెలిపించి తీరుతామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, సీపీఎం, సీపీఐ జిల్లా కార్యదర్శులు నున్నా నాగేశ్వరరావు, పోటు ప్రసాద్, సీపీఐ రాష్ట్ర నాయకులు బాగం హేమంతరావు, కాంగ్రెస్ నాయకులు పొంగులేటి ప్రసాదరెడ్డి, నిరంజన్‌రెడ్డి, పిడమర్తి రవి, బొర్ర రాజశేఖర్, బొక్కలగడ్డ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

అగ్రనాయకులు వెంట రాగా...

ఖమ్మం సంక్షేమ విభాగం: ఖమ్మం లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థిగా బీఫామ్ దక్కించుకున్న రామసహాయం రఘురాంరెడ్డి గురువారం జిల్లాలో అడుగు పెట్టారు. కేంద్ర మాజీ మంత్రి, రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి, రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, వైరా, పినపాక, ఇల్లెందు, సత్తుపల్లి, అశ్వారావుపేట ఎమ్మెల్యేలతో కలిసి రఘురాంరెడ్డి ఓపెన్ టాప్ భారీ వాహనంలో నయాబజార్ కాలేజీ నుంచి ర్యాలీలో పాల్గొన్నారు.

జడ్పీసెంటర్ వద్దకు రాగానే రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ర్యాలీకి ఎదురెళ్లి స్వాగతం పలికారు. ర్యాలీ వాహనం పైకి ఎక్కి అభ్యర్థి రఘురాంరెడ్డిని శాలువాతో సత్కరించారు. అలాగే రాజ్యసభ సభ్యురాలిగా ఎన్నికైన తర్వాత జిల్లాలో అడుగుపెట్టిన కేంద్ర మాజీ మంత్రి రేణుకాచౌదరితో కరచాలనం చేసి అభినందించారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, మట్టా రాగమయి, మాలోత్ రాందాస్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

రూ.2కోట్లకు దివాళా పిటీషన్ దాఖలు

ఖమ్మం లీగల్, ఏప్రిల్ 25: ఖమ్మం నగరంలోని పాకబండ బజారుకు చెందిన రవీంద్రనాథ్‌సింగ్ మొత్తం 32 మందిని ప్రతివాదులుగా చూపిస్తూ మొత్తం రూ.2కోట్ల18 లక్షల10వేలకు దివాళా పిటీషన్ దాఖలు చేశాడు. దివాళాదారుడు రియల్‌ఎస్టేట్, ఫైనాన్స్ వ్యాపారం చేసేవాడు. ఈ వ్యాపారంలో పెట్టుబడి కోసం బంధువులు, స్నేహితుల దగ్గర అధిక వడ్డీలకు అప్పులు తీసుకుని తన వ్యాపారంలో పెట్టుబడి పెట్టాడు. వ్యాపారంలో నష్టం రావగంతో రుణదాతల నుంచి ఒత్తిడి అదకమవ్వడంతో గత్యంతరంలేని పరిస్థితిలో మొత్తం 32 మందిని ప్రతివాదులుగా చూపిస్తూ తన న్యాయవాది కిషోర్‌కుమార్ ద్వారా ఖమ్మం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ న్యాయాధికారి కోర్టులో దివాళాపిటీషన్ దాఖలు చేశాడు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

పాల్వంచ, ఏప్రిల్ 25: ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటనపై పాల్వంచ టౌన్ పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. తెలంగాణ నగర్‌కు చెందిన కటారి బ్రహ్మం(38) స్థానికంగా కూలిపని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో ఆదివారం పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు కొత్తగూడెంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. చికిత్స పొందుతూ బుధవారం అర్ధరాత్రి మృతి చెందాడు. మృతుడి భార్య కృష్ణవేణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ హెడ్ కానిస్టేబుల్ రవి తెలిపారు.

ఖమ్మం ప్రిన్సిపల్ జూనియర్ న్యాయాధికారిగా దీప



ఖమ్మం లీగల్, ఏప్రిల్ 25: ఖమ్మం మొదటి అదనపు ప్రథమ శ్రేణి కోర్టు న్యాయాధికారిగా ఉన్న కాసరగడ్డ దీపను ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయాధికారిగా నియమించారు. ఖమ్మం స్పెషల్ మొబైల్ కోర్టు న్యాయాధికారిగా ఉన్న బిక్కం రజనిని మొదటి అదనపు ప్రథమశ్రేణి కోర్టు న్యాయాధికారిగా నియమించారు. ఖమ్మం ప్రత్యేక సంచార న్యాయస్థానం న్యాయాధికారిగా బి.నాగలక్ష్మి ని నియమిస్తూ, ఖమ్మం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయాధికారిగా ఉన్న పి.గోపికా నాగశ్రావ్యను స్పెషల్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కోర్టు రంగారెడ్డి, ఎల్.బీ.నగర్ కు నియమిస్తూ తెలంగాణ హైకోర్టు గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.

గుండెపగిలిన గోవిందాపురం(ఎల్)



ప్రమాదంలో మృతి చెందిన లాస్య

బోనకల్, ఏప్రిల్ 25: మొక్కు తీర్చుకుందామని బయలు దేరిన వారిని లారీ రూపంలో మృత్యువు కాటేసింది. సూర్యాపేట జిల్లా కోదాడ సమీపంలో ప్రమాదం జరిగింది. ఖమ్మం జిల్లా బోనకల్ మండలం గోవిందాపురం(ఎల్) గ్రామానికి చెందిన నల్లమల్ల చందర్‌రావు, మాణిక్యమ్మ దంపతులకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. వీరు పదేళ్ల క్రితం జీవనోపాధి కోసం హైదరాబాద్‌కు వలస వెళ్లారు. వీరి కుమార్తె నాగమణిని కోదాడ మండలం చిమిర్యాలకు చెందిన జిల్లా శ్రీకాంత్‌కు ఇచ్చి వివాహం చేశారు.

శ్రీకాంత్ కారు డ్రైవింగ్ చేస్తూ హైదరాబాద్‌లో అత్తమామలు ఉండే వీధిలోనే నివాసం ఉంటున్నాడు. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. చిన్న కుమార్తె లావణ్యకు పుట్టువెంట్రుకలు తీయించడంతోపాటు చెవులు కుట్టించేందుకు కారు తీసుకొని విజయవాడలోని గుణదల చర్చికి బయలుదేరారు. కారులో జిల్లా శ్రీకాంత్(35), అతడి భార్య నాగమణి, కుమార్తెలు లాస్య(4), లావణ్య, అత్తమామలు చందర్‌రావు(65), మాణిక్యమ్మ(50), బావమరిది దంపతులు కృష్ణంరాజు (40), స్వర్ణకుమారి(30), వారి కుమారులు కౌశిక్, కార్తీక్‌లు ఉన్నారు. వీరు ప్రయాణిస్తున్న కారు కోదాడ సమీపానికి రాగానే దుర్గాపురం స్టేజీ వద్ద జాతీయ రహదారి పక్కన నిలిపివుంచిన లారీని వెనుకనుంచి ఢీకొట్టింది. దీంతో కారులో ఉన్న జిల్లా శ్రీకాంత్, లాస్య, నల్లమల్ల చందర్‌రావు, మాణిక్యమ్మ, కృష్ణంరాజు, స్వర్ణకుమారి అక్కడికక్కడే మృతి చెందారు. నాగమణికి తీవ్ర గాయాలు కాగా కోదాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఇక కారులో ఉన్న కృష్ణంరాజు ఇద్దరు కుమారులు, శ్రీకాంత్ చిన్న కుమార్తె క్షేమంగా ఉన్నారు.

ఈ సంఘటనపై కోదాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రెండు రోజుల క్రితం కోదాడ సమీపంలోని మునగాల వద్ద జాతీయ రహదారిపై నిలిపి ఉంచిన కంటైనర్‌ను ఓ కారు వెనుకనుంచి ఢీకొట్టి లారీ కిందకు దూసుకెళ్లిన ఘటనలో ఖమ్మం జిల్లా వైరా మండలానికి చెందిన నవ దంపతులు ప్రాణాలు కోల్పోయ్యారు. ఆ సంఘటన మరవకముందే మరోసారి ఆగిఉన్న లారీని ఢీకొట్టి ఒకే కుటుంబంలోని ఆరుగురు మృతి చెందారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి జాతీయ రహదారుల పక్కన భారీ వాహనాలను నిలపకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చందర్‌రావు, మాణిక్యమ్మ

గంధసిరిలో యువకుడి హత్య



షరీఫ్

ముదిగొండ, ఏప్రిల్ 25: పాత గొడవల నేపథ్యంలో ఓ యువకుడిని దారుణంగా హత్య చేసిన సంఘటన ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం గంధసిరి గ్రామంలో బుధవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..గంధసిరి గ్రామానికి చెందిన షేక్.సోందుబీ కూలీపనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంది. ఆమెకు ఇద్దరు కుమారులున్నారు. చిన్న కుమారుడు షేక్.షరీఫ్(25) హైదరాబాద్‌లో ఉంటూ కారుడ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. గంధసిరికి చెందిన మామిడి వెంకటేశ్వర్లు, మామిడి వంశీలతో షరీఫ్‌కు కొద్దిరోజులుగా వివాహేతర సంబంధం విషయంలో గొడవలు జరుగుతున్నాయి. కాగా బుధవారం ఉదయం హైదరాబాద్ నుంచి షరీఫ్ స్వగ్రామానికి వచ్చాడు. అదే రోజు రాత్రి షరీఫ్ అతని స్నేహితుడు గోపితో కలిసి కూల్‌డ్రింక్ తాగటానికి బయటకు వెళ్లారు. అదే సమయంలో పాఠశాల సమీపంలో ఉన్న మామిడి వెంకటేశ్వర్లు, మామిడి వంశీలు పథకం ప్రకారం షరీఫ్‌తో ఘర్షణ పడ్డారు. వారిరువురు షరీఫ్‌పై విచక్షణారహితంగా దాడిచేసి బలంగా కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. షరీఫ్ మృతి చెందాడని నిర్ధారించుకొని వారిరువురు అక్కడి నుంచి వెళ్లిపోయారు. గ్రామస్థుల సమాచారం మేరకు సంఘటనా స్థలానికి సీఐ రాజిరెడ్డి, ఎస్ఐ నరేష్ చేరుకొని వివరాలు సేకరించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పథకం ప్రకారమే తన కుమారుడు షరీఫ్‌ను వెంకటేశ్వర్లు, వంశీలు హత్య చేశారని తల్లి సోందుబీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు.

అధిక రక్తస్రావమై బాలింత మృతి

- వైద్యుల నిర్లక్ష్యంతోనే మృతి చెందినట్లు కుటుంబ సభ్యుల ఆరోపణ
- రామవరం మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ఘటన



బాణోతు చంద్ర

చుంచుపల్లి, ఏప్రిల్25: శిశువుకు జన్మనిచ్చి అధిక రక్త స్రావమై బాలింత మృతి చెందిన సంఘటన జిల్లా కేంద్రమైన కొత్తగూడెం సర్వజన ఆసుపత్రి పరిధిలోని రామవరం మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో గురువారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. జూలూరుపాడు మండలంలోని టాక్యాతండా గ్రామానికి చెందిన బాణోత్ చంద్ర (27) మొదటి కాన్పు కోసం రామవరం మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఉదయం కుటుంబ సభ్యులు అడ్మిట్ చేశారు. ఈ క్రమంలో వైద్యులు ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించి రాత్రి 11 గంటలకు సాధారణ ప్రసవం చేశారు. దీంతో ఆమె పండంటి ఆడ శిశువు జన్మించింది. అనంతరం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా లేదని నిర్ధారించిన వైద్యులు వైద్య సేవలు అందించారు. పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచన మేరకు గురువారం తెల్లవారుజామున కొత్తగూడెం సర్వజన ఆసుపత్రికి మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం తరలించారు. వైద్య చికిత్సలు అందిస్తుండగా బాలింత చంద్ర మృతి చెందింది. దీంతో బంధువు లు సరైన వైద్యం అందించకనే బాలింత చంద్ర మృతి చెందిందని, తమకు న్యాయం చేయాలని ఆందోళన చేపట్టారు. ఈ విషయమై మృతురాలి కుటుంబ సభ్యులు కొత్తగూడెం టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఈ సంఘటనపై ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాధామోహన్‌ను వివరణ కోరగా బాలింత మృతి చెందడం విషాదకరమని అన్నారు. వైద్య సేవలు అందిస్తున్న తరుణంలో నిర్లక్ష్యంగా వైద్యుల నిర్లక్ష్యంతోనే మృతి చెందిందని అనడం సరికాదన్నారు. బాలింత మృతి సంఘటనపై దర్యాప్తు చేస్తామని, జిల్లా యంత్రాంగానికి ఈ సమాచారాన్ని అందించినట్లు తెలిపారు. ఈ సంఘటనలో దర్యాప్తు చేపట్టి శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

- సీపీ సునీల్‌దత్



మాట్లాడుతున్న సీపీ సునీల్‌దత్

ఖమ్మం, ఎప్రిల్25(ఆంధ్రజ్యోతి): చట్టాలను అమలు చేయడం, శాంతి సామరస్యాన్ని కాపాడటం, నేర కార్యకలాపాలను కట్టడి చేయడం వంటి కీలకమైన బాధ్యతలు నిర్వహించాల్సిన ట్రైనీ కానిస్టేబుళ్లు చట్టాలు, నిబంధనలపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని సీపీ సునీల్‌దత్ అన్నారు. గురువారం పోలీస్ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ట్రైనీ కానిస్టేబుళ్ల ఇంట్రాక్షన్ మీట్‌లో ఆయన పాల్గొని మాట్లాడుతూ పోలీసులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించడం అనేది ప్రజల నుంచి అందే సహాకారంపై ఆధారపడి ఉంటుందన్నారు. ఇప్పటికే మూడు నెలల శిక్షణలో ఇండోర్, అవుట్‌డోర్ శిక్షణలో మంచి తర్ఫీదు పొందుతున్నారన్నారు. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తోన్న నేపథ్యంలో స్వేచ్ఛాయుత వాతావరణంతో కూడిన నిస్పక్షపాత ఎన్నికలు జరిగేలా బందోబస్తు నిర్వహించడంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల సంఘం నియంత్రణలో క్రమశిక్షణకు లోబడి పనిచేయాలన్నారు. ఎన్నికల నియమావళిపై సమగ్ర అవగాహన ఏర్పరుచుకుని, ఎటువంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. మద్యం ప్రభావాన్ని నిలువరించేందుకు ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకుటోందన్నారు. అందులో భాగంగా ఏర్పాటు చేసిన స్టాటిక్ సర్వేలన్స్ టీమ్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్ టీమ్స్, చెక్‌పోస్టులు, మొబైల్ పార్టీలు, ఎన్నికల ముందు, పోలింగ్ రోజు, ఓట్ల లెక్కింపు సందర్భంగా నిర్వహించే విధుల్లో పూర్తి అవగాహన ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ గణేష్, ఏఆర్ అడిషనల్ డీసీపీ విజయబాబు, ఏఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ఐలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో సెల్ టవర్ దగ్ధం

మణుగూరుటౌన్, ఏప్రిల్ 25: మండలంలోని సాంబాయిగూడెం గ్రామంలో ఉన్న ప్రైవేటు నెట్‌వర్క్‌కు చెందిన సెల్ టవర్ గురువారం విద్యాదాఘాతానికి గురై దగ్ధమైంది. మంటలు ఎగిసి పడుతుండడంతో స్థానిక ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. సమాచారమందుకున్న బీటీపీఎస్ ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పడం ప్రారంభించింది. అదే విధంగా మణుగూరు ఫైర్ స్టేషన్ నుంచి ఫైర్ ఇంజన్ అక్కడకు చేరుకుని మంటలను ఆర్పేపనిలో నిమగ్నమైంది. ఎట్టకేలకు బీటీపీఎస్, మణుగూరు ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పడంతో స్థానిక ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

అగ్నిప్రమాదంలో జామాయిల్ తోట దగ్ధం

బోనకల్, ఏప్రిల్ 25: ప్రమాదవశాత్తూ నిప్పంటుకొని జామాయిల్ తోట దగ్ధమైన సంఘటన మండలంలోని నారాయణపురంలో జరిగింది. గ్రామానికి చెందిన బత్తినేని సైదేశ్వరావు మూడెకరాల భూమిలో జామాయిల్ తోటను సాగు చేశాడు. తోట సమీపంలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించగా మంటలు గాలికి జామాయిల్ చెట్లకు అంటుకున్నాయి. ఫైరింజన్ ప్రమాద స్థలానికి దగ్గరలోకి వచ్చినప్పటికీ రోడ్డు సౌకర్యం లేక అక్కడికి చేరుకులేదు. దీంతో తోట పూర్తిగా కాలి బూడిదైంది. దాదాపు రూ.4లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు బాధిత రైతు వాపోయాడు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల

- మే2న నోటిఫికేషన్, 9వరకు నామినేషన్ల స్వీకరణ
- 10న పరిశీలన ● 27న పోలింగ్,
- జిల్లాలో 83,600 మంది పట్టభద్రులు

ఖమ్మం కలెక్టరేట్, ఏప్రిల్ 25: ఖమ్మం- నల్గొండ- వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. ఈ మేరకు గురువారం ఎన్నికల షెడ్యూల్ ప్రక్రియను ప్రకటించింది. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు గత 2021 మార్చి 14న ఎన్నికలు జరిగి ఎమ్మెల్సీగా పల్లా రాజేశ్వరరావు ఎన్నికయ్యారు. ఆయన అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత ఎమ్మెల్సీకి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో ఉప ఎన్నిక అనివార్యం అయ్యింది. దీంతో ఈ ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికలను నిర్వహించేందుకు షెడ్యూల్‌ను గురువారం విడుదల చేసింది. ఈ ఎన్నికల కోసం ఇప్పటికే పట్టభద్రుల ఓటర్లతుది జాబితాను ఎన్నికల సంఘం ప్రకటించింది.

ఎన్నికల ప్రక్రియను నిర్వహించేందుకు వీలుగా గురువారం నాడు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ప్రకటించింది. దీని ప్రకారం మే2న నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నారు. మే 9 వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. మే 10న నామినేషన్ల పరిశీలన, మే 13న నామినేషన్ల ఉపసంహరణ, మే 27న ఎన్నికలకు పోలింగ్ నిర్వహించనున్నారు. ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. జూన్ 5న ఓట్ల లెక్కింపు చేసి ఫలితాలను వెల్లడిస్తారు. దీంతో జూన్8 నాటికి ఎన్నికలు పూర్తిచేస్తారు.

జిల్లా వ్యాప్తంగా మొత్తం 83,600 మందిలో పురుష గ్రాడ్యుయేట్లు 50,513 మంది ఉండగా, మహిళలు 33,083 మంది ఉన్నారు. థర్డ్‌జెండర్లు 4 మంది ఉన్నారు. జిల్లాలో ప్రస్తుతం 85,051గా తేల్చారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో 1000 మంది చొప్పున ఓటర్లు ఉండేలా చర్యలు తీసుకుంటూ మొత్తం 115 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పార్లమెంట్‌కు ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియకు షెడ్యూల్ ప్రకటించడంతో జిల్లాలో రాజకీయాలు మరింత వేడెక్కనుంది.

రెడ్ అలెర్ట్

- మండే ఎండలకు తోడైన వడగాలులు
- అల్లాడిపోతున్న ఉమ్మడి జిల్లా ప్రజలు
- నేలకొండపల్లిలో 45, యానంబైలులో 44.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

ఖమ్మం, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): నిన్న మొన్నటివరకు కేవలం ఎండలే మండిపోగా ప్రస్తుతం ఎండవేడికి వడగాలులు తోడుకావడంతో జనం అల్లాడుతున్నారు. ఉదయం ఎనిమిది నుంచే సూర్యుడు నిప్పులు కక్కుతున్నాడు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గత కొన్ని రోజులుగా రాష్ట్రంలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. గురువారం కూడా ఉమ్మడి జిల్లాలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గురువారం ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలో 45డిగ్రీలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం యానంబైలులో 44.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ముదిగొండ మండలం పమ్మిలో 44.9, బాణాపురంలో 44.8డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అంతేకాకుండా రాత్రివేళల్లోనూ ఏమాత్రం ఉష్ణోగ్రతలు తగ్గడం లేదు.

రాత్రివేళల్లో ఖమ్మం జిల్లాలో 22.9, భద్రాద్రి జిల్లాలో 22.7 అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇక ఉష్ణోగ్రతలు పెరిగిన నేపథ్యంలో కామేపల్లి, ఏన్కూరు, తల్లాడ, కల్లూరు, పెనుబల్లి, తిరుమలాయపాలెం, కూసుమంచి, నేలకొండపల్లి, బోనకల్లు, చింతకాని మండలాల్లో వాతావరణశాఖ అధికారులు రెడ్ అలర్ట్ ప్రకటించారు. కొత్తగూడెం జిల్లాలో గుండాల, ఇల్లెందు, దమ్మపేట, అశ్వారావుపేట, టేకులపల్లి మండలాల్లో ఆరెంజ్ అలర్ట్ జారీ చేయగా.. మిగిలిన మండలాలన్నీ రెడ్ అలర్ట్‌లోనే ఉన్నాయి.

జేఈఈ ఫలితాల్లో న్యూ విజన్ ప్రభంజనం


ర్యాంకులు సాధించిన విద్యార్థులతో న్యూవిజన్ కళాశాల చైర్మన్ ప్రసాద్

ఖమ్మం ఖానాపురంహవేలి ఏప్రిల్ 25: దేశ వ్యాప్తంగా విడుదలైన జేఈఈ మెయిన్స్ 2024 ఫలితాల్లో ఖమ్మం నగరంలోని న్యూ విజన్ జూనియర్ కళాశాల మరోసారి జయకేతనం ఎగురవేస్తూ ఓపెన్ కేటగిరిలో కళాశాల నుంచి కొప్పుల వర్షిత్ 395, గణిపిశెట్టి మహశ్వి 732, జి. శ్రీరాం 1039, సింగిరెడ్డి రుషిధర్‌రెడ్డి 1128, బోడ ప్రభంజన్ జాదవ్ 2182, డి. మురళీకృష్ణ 2717వ ర్యాంకులు సాధించి, ఫలితాలలో కలికితురాయిగా న్యూ విజన్ నిలిచిందని విద్యాసంస్థల చైర్మన్ సీహెచ్ జీకే ప్రసాద్ తెలిపారు. రాష్ట్రంలో హైదరాబాదు మినహా ఏ ఇతర జిల్లాల విద్యార్థులు సాధించని ఘన విజయం ఖమ్మం జిల్లా నుంచి న్యూ విజన్ సాధించిందని, 99 పైగా పర్సంటైల్ 22 మంది విద్యార్థులు సాధించారని, మ్యాథ్స్, ఫిజిక్స్ సబ్జెక్టులలో నూటికి నూరు పర్సంటైల్ న్యూ విజన్ జూనియర్ కళాశాల సాధించిందని తెలిపారు. జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరిగిన జేఈఈ ప్రధాన పరీక్ష ఫలితాలలో వివిధ కేటగిరిలలో- బోడ ప్రభంజన్ జాదవ్ 8, వర్షిత్ కొప్పుల 46, ఎం నితీష్‌కుమార్ 81, లోకేష్ గుగులోత్ 111, గణిపిశెట్టి మహశ్వి 117, జి శ్రీరాం 120, సింగిరెడ్డి రుషిధర్‌రెడ్డి 130, వి రిషిత్ పవర్ 321, డి. మురళీకృష్ణ 347, బి సాయిలేఖ 495, బి. ప్రీతి 589, ఓ సుమంత్ 838, నమిత 881, ఎండీ రిధా సమ్రీన్ 886 తోపాటు మరెన్నో ఉత్తమ ర్యాంకులు సాదించారని తెలిపారు. వివిధ కేటగిరిలలో వేయిలోపు 17 ర్యాంకులు, ఐదు వేల లోపు 54 ర్యాంకులు సాధించారని, ఐఐటీ, నీట్ వంటి ప్రతిష్ఠాత్మక పరీక్షలలో న్యూ విజన్ కళాశాల విద్యార్థులు ప్రతి ఏట నూతన ఒరవడికి శ్రీకారం చుడుతూ వివిధ కేటగిరిలలో అత్యున్నత ర్యాంకులు సాధిస్తుందని తెలిపారు. జరగబోయే జేఈఈ అడ్వాన్స్ నీట్ పరీక్షల్లో కూడా తమ కళాశాల విద్యార్థులు జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధిస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ ర్యాంకులు, పర్సంటైల్ సాధించిన విద్యార్థులను న్యూ విజన్ విద్యాసంస్థల చైర్మన్ సి.హెచ్.జికె. ప్రసాద్, డైరెక్టర్ సి.హెచ్. గోపిచంద్, అకడమిక్ డైరెక్టర్ సి. హెచ్. కార్తీక్‌లు అభినందించారు.

జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో
కృష్ణవేణి ఐఐటీ మెడికల్ అకాడమీ విజయకేతనం


విద్యార్థులతో కృష్ణవేణి ఐఐటీ, మెడికల్ అకాడమి డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు

ఖమ్మం ఖానాపురంహవేలి ఏప్రిల్ 25: బుధవారం రాత్రి విడుదల చేసిన ఐఐటీ - జేఈఈ (మెయిన్స్) ఫలితాలలో ఖమ్మం నగరంలోని కృష్ణవేణి కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారని కళాశాల యాజమాన్యం తెలిపింది. కళాశాల చెందిన విద్యార్థులు జశ్వంత్ 66, డి. సోనియా 73, కె .స్నేహ 199, కె. మాధవరావు 466, సాయి కిరణ్ 947, నితిన్ 1083, రామ్ చరణ్ తేజ్ 1357, బి. నితిన్ 1922, జి. సంతోష్ 2136, ఎన్. నవదీప్ 2196, వి. సంతోష్ - 2355, ఎం. మోహిత్- 3119, ఎం. ఉజ్వాలా మానస 3899, డి. హరిత 3982, టి. త్రివేణి 4243, టి. గోపిచంద్ 4441, పి. రోహిత్ కుమార్ 4479, డి. ప్రేమ్ కుమార్ 4524, డి. జయశ్రీ - 5051, టి. సంతోష్ 5764, టి. సుష్మ 5818, జె. విందు 5835, డి. అరవింద్ 5841 ర్యాంకులు సాధించారని తెలిపారు. జాతీయస్థాయి జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో అత్యధిక ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు గొల్లపూడి జగదీష్, మాచవరపు కోటేశ్వరరావు, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ గుర్రం రాంచంద్రయ్య, అకాడమిక్ ఇన్‌చార్జ్ ఏలూరి వంశీ కృష్ణ , నిరంజన్ అధ్యాపకులు అభినందించారు.

మెయిన్స్‌లో హార్వెస్ట్‌కు అగ్రశ్రేణి ర్యాంకులు

ఖమ్మం ఖానాపురంహవేలి ఏప్రిల్ 25: దేశవ్యాప్తంగా వివిధ ఇంజనీరింగ్ కళాశాలల్లో ప్రవేశాలకు ఎన్‌టీఏ నిర్వహించిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో హార్వెస్ట్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరచి, జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించారని హార్వెస్ట్ కళాశాల యాజమాన్యం తెలిపింది. కళాశాల విద్యార్థిని వి.జస్వంత్ జాతీయస్థాయి 19వ ర్యాంకు సాధించడం (కేటగిరి) తమకెంతో గర్వకారణమన్నారు. కళాశాల నుంచి 160మంది హాజరుకాగా 95మంది అడ్వాన్స్‌కు అర్హత సాధించడం అభినందనీయమన్నారు. జనరల్ విభాగంలో ఎ. జెఫ్నేష్ కృష్ణ ప్రసాద్ 2251వ ర్యాంకు, జి. రాజవర్ధన్ 2666, ఎన్. అనీష్ 3561, టి. అభినవ్ 6150, కె. ప్రణయ్ సంజన్ 7668, ఆర్. సాయి సృజయ్ 12857, ఈ. కౌషిక్ 13390 సాధించారన్నారు. తమ విద్యార్థినీ, విద్యార్థులు వివిధ కేటగీరీలలో వి. విష్ణుతేజ 989వ ర్యాంకు, ఎ. కార్తిక్ 1180, కె.మనోహర్ చౌహాన్ 1348, బి.ప్రశాంత్ 1486, బి. ఈశ్వర్ కీర్తన్ 1515, ఎన్. తపస్వి 1702, ఆర్. అమూల్య 1745, బి. హైందవి రాథోడ్ 1781, బి.శరణ్ మేఘ 2637, ఎం. ధీరజ్ కుమార్ 2745, ఐ.ప్రదీప్ రాం 2781, వి.శ్రీశాంత్ 3445, వి.వేణు 3597, బి. పావనలక్ష్మి 3921 సాధించి అగ్రశ్రేణిలో నిలిచారన్నారు. కేటగీరీల వారీగా 4వేల లోపు 18మంది ర్యాంకులు సాధించారన్నారు. ఎస్.టి కేటగీరీలో 4వేల లోపు 7గురు, ఎస్‌సీ కేటగిరిలో 4వేల లోపు 5గురు, ఓబీసీలో 20వేల లోపు 6గురు, పీడబ్ల్యూడీలో 500ల లోపు ఇద్దరు, ఈడబ్ల్యూఎస్ 10వేల లోపు 10మంది ర్యాంకులు సాధించారన్నారు. 48 మంది విద్యార్థులు 90 పర్సంటైల్ పైగా సాధించారన్నారు. హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపాల్ ఆర్. పార్వతీరెడ్డి విద్యార్థులను అభినందించారు.


విద్యార్థులతో హార్వెస్ట్ కళాశాల ప్రిన్సిపాల్ పార్వతీరెడ్డి

జేఈఈ ఫలితాల్లో రెజొనెన్స్‌కు ఉత్తమ ర్యాంకులు


విద్యార్థులతో రెజొనెన్స్ కళాశాల డైరెక్టర్లు నాగేంద్రకుమార్, శ్రీధర్‌రావు

ఖమ్మం ఖానాపురంహవేలి ఏప్రిల్ 25: జేఈఈ మెయిన్స్ 2024 ఫలితాలలో రెజొనెన్స్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించారని రెజొనెన్స్ కళాశాల డైరెక్టర్స్ ఆర్.వి. నాగేంద్రకుమార్,కె. శ్రీధర్‌రావు తెలిపారు. వారు మాట్లాడుతూ ఇంతటి ఘనవిజయం సాధించడానికి పటిష్ఠమైన ప్రణాళిక, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, మేనేజ్‌మెంట్ ఈ విజయానికి కారణమని అన్నారు. ఇంటర్‌తో పాటే ఐఐటీ, నీట్, ఎంసెట్ వంటి అన్ని జాతీయ, రాష్ట్రస్థాయి పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తున్నామన్నారు. సాధారణ విద్యార్థులతో సైతం, అత్యుత్తమ ఫలితాలు సాధించామన్నారు. స్కూల్ స్థాయిలో ఐఐటీ ఫౌండేషన్ కల్గిన విద్యార్థులతో పాటే, ఇతర విద్యార్థులకు కూడా మంచి ర్యాంకులు సాధించామని తెలిపారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ మూలంగానే ఇంతటి ఘన విజయం సాధించామని తెలిపారు. ఈ విజయానికి కారణమైన విద్యార్థులను, అధ్యాపకులను, తల్లిదండ్రులను అభినందించారు.

వివిధ కేటగీరీలలో ఆల్ ఇండియా ర్యాంక్స్ జె. శ్రీకాంత్ 7, ఎస్‌కే ఆసిఫ్ 442, బి. భరత్ 540, పి. వంశీ 719, ఎ. జీవన్ కుమార్ 1116, కె. త్రిషాంక్ 1162, బి.కిరణ్ కుమార్ రెడ్డి 1880, డి. రిషిక్ 2608, బి. జగదీష్ 2830, ఐ. రాజ్ కుమార్ 2901, ఎం. రాకేష్ సుశాంత్ 3004, బి. అరుణ్‌కుమార్ 3061, బి వీరవర్ధన్ 6555, బి. వినాయక్ 6805, కె. హర్షవర్ధన్ 7555, వి. విగ్నేష్ 7618, ఎ. దినేష్ 9905, పి అంకుష్ వర్మ 10769, కె. యశ్వంత్ 12347, డి. శ్రవిష్ఠ 13710, వంటి అత్యుత్తమ ర్యాంకులతో పాటు సుమారు 100 మందికి పైగా విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్‌కు అర్హత సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో, ప్రిన్సిపాల్స్ సతీష్, భాస్కర్‌రెడ్డి, శాంతి, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జేఈఈ ఫలితాల్లో సత్తా చాటిన ఎస్ఆర్ కళాశాల

ఖమ్మం ఖానాపురంహవేలి ఏప్రిల్ 25: జేఈఈ మెయిన్స్ 2024 ఫలితాల్లో ఖమ్మం నగరంలోని ఎస్ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారని అకాడమీ డైరెక్టర్లు ఏ సంతోష్‌రెడ్డి, ఏ మధుకర్‌రెడ్డిలు తెలిపారు. కళాశాలకు చెందిన జి. కాలు 55వ ర్యాంక్, టి అమృత వర్షిని 201వ ర్యాంకు సాధించారని తెలిపారు. విద్యాసంస్థల చైర్మన్ ఎనగందుల వరదారెడ్డి మాట్లాడుతూ ఈ ఫలితాల్లో ఆల్‌ఇండియా స్థాయిలో 55వ, 201 వ ర్యాంక్‌లు రావటం చాలా గర్వకారణంగా ఉందన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీఈవో సురేందర్‌రెడ్డి, ఖమ్మం జోనల్ ఇన్‌చార్జ్ విజయభాస్కర్‌రెడ్డి, డీన్ శీలం శ్రీనివాసరెడ్డి, అకాడమిక్ డీన్ మధుబాబు, ప్రిన్సిపాల్స్ అశోక్, శ్రీనివాస్, సుధాకర్‌రావు తదితరులు విద్యార్థులను అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల అధ్యాపక బృందం

ప్రశాంతంగా ఓపెన్ పరీక్షలు

ఖమ్మం ఖానాపురంహవేలి ఏప్రిల్ 25: తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఓపెన్ పది, ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహిస్తున్నట్టు డీఈవో సోమశేఖర శర్మ, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ పాపారావులు తెలిపారు. ఉదయం జరిగిన పదో తరగతి పరీక్షకు మొత్తం 725 మంది విద్యార్థులకు 618 మంది హజరయ్యారని, 107 మంది గైర్‌హాజరైనారని తెలిపారు. ఇంటర్ పరీక్షకు మొత్తం 868 మంది అభ్యర్థులకు 760 మంది పరీక్షలకు హజరుకాగా 108 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన పరీక్షకు పదోతరగతిలో ఇద్దరు పరీక్షకు హజరైనట్లు తెలిపారు. ఇంటర్‌లో ఒక్కరు మాత్రమే పరీక్షకు హజరుకావాల్సి ఉండగా పరీక్షకు హజరుకాలేదని తెలిపారు.

కాంగ్రెస్ మోసాన్ని ఎండగట్టాలి

- రైతు బిడ్డ కావాలో.. గడి దొర కావాలో తేల్చుకోవాలి
- బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఎంపీ నామ
- కూసుమంచి, ఖమ్మంలో ప్రచారం

కూసుమంచి/ఖమ్మం కార్పొరేషన్, ఏప్రిల్ 25: ఈ జిల్లాలో పుట్టిన రైతుబిడ్డ కావాలో.. గడీల దొర కావాలో జిల్లా ప్రజలు తేల్చుకోవాలని బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం లోక్‌సభ అభ్యర్థి నామా నాగేశ్వరరావు తెలిపారు. గురువారం కూసుమంచి మండలం పాలేరులో జరిగిన బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ కన్నతల్లి అంటే ఎంత ఇష్టమో.. ఖమ్మంజిల్లా ప్రజలంటే అంత ఇష్టమన్నారు. జిల్లాలో పుట్టిన రైతు బిడ్డను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త ఇంటింటికీ తిరిగి ఓటర్లను కలుస్తూ కాంగ్రెస్ పార్టీ మోసాన్ని ఎండగడుతూ తన విజయానికి కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ పేదలను బడుగు బలహీన వర్గాల వారిని ఓటుబ్యాంకుగా వాడుకుంటుందని తగిన గుణపాఠం చెప్పాలని నామా తెలిపారు. తమ పార్టీ కార్యకర్తలపై లేనిపోని కేసులు పెట్టి జైళ్లపాలు చేస్తున్నారని ఖబడ్దార్ అన్నారు. ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పోటీ చేయడానికి స్థానికులే కరువయ్యారని ఎమ్మెల్సీ తాతా మధు విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే కందాల మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో సీరియస్‌గా తీసుకోకపోవడం వల్లే ఓటమి చెందామని మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి తెలిపారు. ఈసారి అలా కాకుండా ప్రతిఒక్కరూ బీఆర్ఎస్ గెలుపుకు కృషి చేయాలని తెలిపారు. పార్టీ మండల అధ్యక్షులు వేముల వీరయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీపీ బాణోతు శ్రీనివాస్, నాయకులు ఇంటూరి శేఖర్, బెల్లం వేణుగోపాల్, ఆసిఫ్ పాష, బజ్జూరి రామిరెడ్డి, చంద్రారెడ్డి, మల్లీడు వెంకన్న, చాట్ల పరుశురామ్, రామచంద్రునాయక్, ఉన్నం బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.


కూసుమంచి సమావేశంలో మాట్లాడుతున్న నామా


వాకర్స్‌తో మాట్లాడుతున్న ఎంపీ నామా

వాకర్స్ కోసం ఎన్నో మౌలిక వసతులు కల్పించా

ఖమ్మంకార్పొరేషన్: పెవిల్‌యన్ గ్రౌండ్‌లో వాకర్స్ కోసం మౌలిక వసతుల ఏర్పాటుకు ఎంతో కృషి చేశానని బీఆర్ఎస్ ఖమ్మం లోక్‌సభ అభ్యర్థి నామా నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆయన పెవిలియన్ గ్రౌండ్‌లో వాకర్స్‌ను కలిసి ఓట్లను అభ్యర్థించారు. నామా మాట్లాడుతూ వాకర్స్ కోసం వాకింగ్‌ట్రాక్‌తో పాటు తాగునీటి సౌకర్యం, షటిల్ కోర్టు నిర్మాణం, గ్రౌండ్ అభివృద్ధి చేశానన్నారు. ఈ పనులకోసం తన నిధుల నుంచి లక్షలాది రూపాయలు కేటాయించానని నామా పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో తనను గెలిపిస్తే అన్ని విధాలుగా అండగా ఉండి, మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు కార్పొరేటర్ బుడిగెం శ్రీను, కార్యదర్శి వెంకట్, మాజీ కార్పొరేటర్ పార్థసారధి, వెంకటరమణ, భాష్కరరావు, ఉయ్యూరు కోటయ్య, జక్కుల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

గెలిపిస్తే ప్రజలకు సేవకుడిలా పనిచేస్తా

- దేశంలో మోదీ ప్రభంజనం
- బూటకపు పార్టీలను నమ్మవద్దు
- బీజేపీ అభ్యర్థి వినోద్‌రావు
- జూలూరుపాడు, కారేపల్లిలో ప్రచారం

జూలూరుపాడు/కారేపల్లి, ఏప్రిల్ 25: రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లా ప్రజలు ఆశీర్వదించి తనను గెలిపిస్తే ప్రజలకు సేవకుడిలా, ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి సైనికుడిలా పనిచేస్తానని బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం సాయంత్రం ఆయన జూలూరుపాడులో రోడ్‌షో కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని మాచినేనిపేట తండా, పడమటనర్సాపురం గ్రామాలకు చెందిన పలువురు బీజేపీలో చేరటంతో వారందరికి కండువలను కప్పి పార్టీలోకి ఆయన ఆహ్వానించారు. సాయిబాబా ఆలయం నుంచి పాపకొల్లు క్రాస్ రోడ్ వరకు రోడ్‌షో కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ దేశంలో నరేంద్రమోదీ ప్రభంజనం నడుస్తుందని, దేశం ఇంత సురక్షితంగా ఉందంటే మోదీ వల్లే అన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు తమను గెలిపిస్తే రూ.2500లు, పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేస్తామని కాంగ్రెస్ నాయకులు మోసపురిత వాగ్దానాలు ఇచ్చి, ఎన్నికలలో గెలిచిన తరువాత వాటిని నేరవేర్చకుండా మళ్ళీ ప్రజల ముందుకు వస్తున్నారని పార్లమెంట్ ఎన్నికలలో బూటకపు పార్టీలకు బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఖమ్మంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉందని విమర్శించారు. తనను గెలిపిస్తే ఖమ్మం జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి అగ్రగామిగా తీర్చిదిద్దే విదంగా కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్‌మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్, పార్టీ వైరా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరి కోటేశ్వరరావు, బీజేపీ జిల్లా నాయకులు మాదినేని సతీష్, నున్నా రమేష్, అన్నవరపు సత్యనారయణ, మండల అధ్యక్షుడు సిరిపురపు ప్రసాద్, అరుణ పాల్గొన్నారు.


జూలూరుపాడులో మాట్లాడుతున్న బీజేపీ అభ్యర్థి వినోద్‌రావు


కారేపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ అభ్యర్థి

అమలుసాధ్యంకాని హామీలు ఇచ్చిన కాంగ్రెస్

కారేపల్లి: అమలుసాధ్యం కాని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిందని, ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీకి ఓటువేసేందుకు ఓటర్లుముందు రావడంలేదని బీజేపీ ఖమ్మం లోక్‌సభ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు అన్నారు. గురువారం కారేపల్లి మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో బాగంగా బస్టాండ్ సెంటర్లో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మూడోసారీ ప్రధానమంత్రి కావాలంటే తనను ఖమ్మం నుంచి ఎంపీగా గెలించాలన్నారు. గ్యారెంటి అంటే కేవలం మోదీ గ్యారెంటీ మాత్రమే అన్నారు. అంతకు ముందు కారేపల్లికి ప్రచారానికి వచ్చిన వినోద్‌రావుకు బీజేపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అంబేద్కర్, కొమరం బీం విగ్రహాలకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీప్రధాన కార్యదర్శి భూక్యశ్యామ్‌రాథోడ్, వైరా నియోజకవర్గ కన్వీనర్ నెల్లూరి కోటేశ్వరావు, జిల్లా అధికార ప్రతినిధి కల్తి రాంప్రసాద్, దొడ్డఅరుణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బిక్షపతి, ధనసరి శ్రీను, సీనియర్ నాయకులు తురక నారాయణ, సుజాత. రామారావు, తాళ్ళూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను నా దృష్టికి తీసుకురండి

● ఎన్నికల సాధారణ పరిశీలకుడు డాక్టర్ సంజయ్ గేంద్రాజ్ కోల్టే


సంజయ్ గేంద్రాజ్ కోల్టే

ఖమ్మం కలెక్టరేట్, ఏప్రిల్ 25: లోక్‌సభ సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఖమ్మం నియోజకవర్గానికి సంబంధించిన ఫిర్యాదులు ఏమైనా ఉంటే తనకు తెలియజేయాలని సాధారణ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ డా. సంజయ్ గేంద్రాజ్ కోల్టే తెలిపారు. గురువారం ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఓ ప్రకటనలో సాధారణ ఎన్నికల దృష్ట్యా ఖమ్మం లోకసభ నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించిన ఉల్లంఘనలు, ఫిర్యాదులు ఉంటే వాటిని స్వయం గా స్వీకరించడానికి సాయంత్రం 4 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఖమ్మం లోని ఆఫీసర్స్ గెస్ట్‌హౌజ్ లో (ఎన్నెస్పీ గెస్ట్ హౌజ్) అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు. ఫిర్యాదులను ఫోన్ నెంబర్ 9346293006కు కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఫిర్యాదులపై స్పందించి చర్యలు తీసుకుంటానని ఆయన పేర్కొన్నారు. ఎవరైనా ఫిర్యాదు చేయదలచిన వారు స్వయంగా గాని లేదా ఫోన్ ద్వారా గాని ఫిర్యాదు చేయాలని ఆయన ప్రకటనలో కోరారు.

కంట్రోల్ రూంను పరిశీలించిన పరిశీలకులు

ఎన్నికల వ్యయ పరిశీలన పారదర్శకంగా చేపట్టాలని, ప్రవర్తనా నియమావళి ఖచ్చితంగా అమలు చేయాలని లోకసభ ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. సంజయ్ గేంద్రాజ్ కోల్టే అన్నారు. గురువారం ఆయన లోకసభ సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం, మీడియా సర్టిఫికేషన్ సెంటర్, మీడియా మానిటరింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. కేంద్రాల్లో చేపడుతున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. డబ్బు, మద్యం, ప్రలోభాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. నిఘాకు ఏర్పాటుచేసిన ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్ఎస్టీ టీములని కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షించాలన్నారు. సీ-విజిల్, 1950 టోల్ ఫ్రీ ఫిర్యాదులపై వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. మీడియా సర్టిఫికేషన్, మీడియా మానిటరింగ్ కమిటీ ద్వారా రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మాధ్యమాలు, సోషల్ మీడియా ద్వారా ప్రచారంపై పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రచారానికి ప్రకటనలు, పెయిడ్ న్యూస్‌పై ప్రత్యేక దృష్టి పెట్టి, అభ్యర్థుల ఎన్నికల ఖర్చుగా చూపాలన్నారు.

అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, సీపీవో ఏ. శ్రీనివాస్, జడ్పీ సీఈవో వినోద్, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్‌కుమార్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత, జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం.ఏ. గౌస్ తదితరులు ఉన్నారు.

వరంగల్‌లో బీఆర్ఎస్‌కు షాక్

- కాంగ్రెస్ గూటికి చేరనున్న ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య
- ఖమ్మంలో మంత్రి తుమ్మలతో మంతనాలు
- పార్టీలో చేరికపై త్వరలో ప్రకటన

ఖమ్మం, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతిప్రతినిధి): వరంగల్ జిల్లాకు చెందిన బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య త్వరలో కాంగ్రెస్ గూటికి చేరబోతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన గురువారం కాంగ్రెస్ నాయకులు నూకల నరేష్‌రెడ్డితో కలిసి ఖమ్మంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో సమావేశమయ్యారు. బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరే విషయమై చర్చించారు. దీనికి మంత్రి తుమ్మల సానుకూలత వ్యక్తం చేశారు. పార్టీ అధిష్టానంతో మాట్లాడి కాంగ్రెస్‌లో చేర్చేందుకు సానుకూల నిర్ణయాన్ని తీసుకుంటామని తెలిపారు. పార్టీలో ఎప్పుడు చేరాలనే విషయంపై వరంగల్ జిల్లా కాంగ్రెస్ నేతలతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని బస్వరాజు సారయ్యకు మంత్రి తుమ్మల తెలిపారు. అనంతరం మాజీ ఎంపీ రామసహాయం సురేందర్‌రెడ్డిని కూడా బస్వరాజు సారయ్య కలిసి పార్టీలో చేరే విషయాన్ని చర్చించారు. దీంతో నేడో రేపో ఆయన కాంగ్రెస్‌లో చేరే అవకాశముంది.

రామాలయ మాడవీధుల్లో క్యూలైన్ షెడ్లు

- వేసవి, వర్షాల నుంచి భక్తులకు శాశ్వత ఉపశమనం
- జీఎంఆర్ ఆధ్వర్యంలో ఏర్పాటు

భద్రాచలం, ఏప్రిల్ 25: భద్రాచలంలో రామయ్య దర్శనార్థం వచ్చే భక్తులకు వేసవి, వర్షాకాలాల్లో ఇకపై శాశ్వత ఉపశమనం లభించనుంది. జీఎంఆర్ ఇన్‌ఫ్రా ఆధ్వర్యంలో రూ.75 లక్షలతో మాడ వీధుల్లో శాశ్వత ప్రాతిపదికన షెడ్లను ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన పనులు చేపట్టగా దక్షిణం వైపు భక్తులకు ఇబ్బందులు లేకుండా షెడ్ నిర్మాణం పూర్తి కావస్తోంది. శుక్రవారం నుంచి చిత్రకూట మండపం ముందు ఎల్ ఆకారంలో శాశ్వత షెడ్‌ను ఏర్పాటు చేసే పనులు ప్రారంభం కానున్నాయి. అలాగే తూర్పుమెట్లలోని ప్రసాద కౌంటరు వైపు నుంచి రామదాసు విగ్రహం వైపు భక్తుల కోసం క్యూలైను ఏర్పాటు చేస్తున్నారు. అలాగే పడమర మెట్ల వైపు ఈ పనులు చేపట్టనున్నారు. ఈ షెడ్ల నిర్మాణం పూర్తయితే గత కొన్ని దశాబ్దాలుగా వేసవి, వర్షాకాలంలో భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుంది.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి

- అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలి
- పోలీసుల సమీక్షలో భద్రాద్రి ఎస్పీ రోహిత్‌రాజ్
- ఖమ్మంలో కేంద్ర బలగాల కవాతు


కొత్తగూడెంలో సమీక్ష నిర్వహిస్తున్న ఎస్పీ

కొత్తగూడెం, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండ పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ సూచించారు. గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పోలీసు అధికారులతో నెలవారీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అధికారులంతా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లోని గ్రామాల ప్రజలకు పోలింగ్ రోజున సమయాన్ని తెలియచేస్తూ ఓటు వేసే విధంగా అవగాహన కల్పించాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారు లపై క్రమశిక్షణ చర్యలు తప్పవన్నారు. సైబర్‌క్రైమ్ బారిన పడకుండ ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. సమీక్షలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి. సాయి మనోహర్, భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్, డీసీఆర్బీ డీఎస్పీ మల్లయ్యస్వామి, కొత్తగూడెం, పాల్వంచ, మణుగూరు, ఇల్లెందు డీఎస్పీలు అబ్దుల్ రెహమాన్, సతీష్‌కుమార్, రవీందర్ రెడ్డి, చంద్రభాను, ట్రైనీ ఐపీఎస్ విక్రాంత్ సింగ్, సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.


ఖమ్మంలో పోలీసుల కవాతు

నగరంలో కేంద్ర బలగాలతో ఫ్లాగ్‌మార్చ్

ఖమ్మంక్రైం: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు తమ ఓటును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకునే విధంగా భరోసా కల్పించేందుకు ఖమ్మం నగర పరిధిలోని అగ్రహారం కాలనీ పరిసర ప్రాంతాలలో గురువారం సెంట్రల్ పోలీసుఫోర్స్, స్థానిక పోలీసు సిబ్బందితో కలిసి ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఖమ్మం ఏసీపీ రమణమూర్తి మాట్లా డుతూ శాంతిభద్రతలకు భంగం కలగకుండా పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడానికి అన్నీ ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. ముందస్తు ప్రణాళికతో క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో కట్టుదిట్టమైన బందోబస్తుకు అవసరమైన సన్నాహాలు చేపట్టినట్టు తెలిపారు. అందులో భాగంగానే సెంట్రల్ పోలీసు ఫోర్స్ స్థానిక పోలీసు సిబ్బంది కలిసి కవాతు నిర్వహించినట్టు తెలిపా రు. ఓటరు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నచ్చిన వారికి ఓటువేసే ప్రశాంత వాతావరణం కలిపించేందు కు పోలీసు యంత్రాంగం పటిష్ఠ చర్యలు తీసుకుంటుందన్నారు. ఈకార్యక్రమంలో సీఐలు భానుప్రకాష్, ఉదయ్‌కుమార్, బాలకృష్ణ, రమేష్, పాల్గొన్నారు.

పంచాయతీలను సందర్శించిన డీఎల్‌పీవో

దుమ్ముగూడెం, ఏప్రిల్ 25: కొత్తపల్లి, మారాయిగూడెం, రామచంద్రునిపేట, లచ్చిగూడెం, కోయనర్సాపురం, నారాయణరావుపేట గ్రామపంచాయతీలను డీఎల్‌పీవో సుధీర్‌కుమార్ గురువారం సందర్శించారు. గద్దమడుగు గొత్తికోయ ఆవాసంలో త్రాగునీటి సదుపాయాన్ని, లచ్చిగూడెం పంచాయతీలో నర్సరీ, పల్లెప్రకృతివనం, రికార్డులను పరిశీలించారు. తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని, పారిశుద్ధ్య కార్యక్రమాలకు విఘాతం కలగకుండా చూడాలని కార్యదర్శులకు సూచించారు.



అమ్మ-ఆదర్శ పాఠశాల పనులకు నిధుల కొరత

51 పాఠశాలలకు రూ.1.56 కోట్లు మంజూరు

బ్యాంకు ఖాతాల్లో జమ కాని నిధులు

పోలింగ్ తేదీ లోగా పూర్తవ్వాలని కలెక్టర్ ఆదేశాలు

హెచ్‌ఎం, ఇంజనీరింగ్ అధికారులపై పెరిగిన ఒత్తిడి

దుమ్ముగూడెం, ఏప్రిల్ 25: అమ్మ-ఆదర్శ పాఠశాల ఆధునీకరణ పనులకు నిధుల కొరత కనబడుతోంది. కాగితాలపై ఉన్న నిధులు బ్యాంకు ఖాతాలకు చేరుకోకపోవడంతో పథకం నత్తనడకన సాగే పరిస్థితి కనబడుతోంది. మండల ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకుద్దేశించిన పనులు వచ్చే విద్యాసంవత్సరం నాటికి కూడా పూర్తయ్యేట్లు కనబడడం లేదు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం మన ఊరు-మనబడి పథకం ప్రవేశపెట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో దాని పేరు అమ్మ ఆదర్శ పాఠశాలగా మారింది. ఐతే మన ఊరు-మన బడిలో కాంట్రాక్టర్లు చేసిన పనులకు పూర్తిస్థాయి బిల్లులు చేతి కందకపోవడంతో తాజా అమ్మ-ఆదర్శ పనులు చేపట్టేందుకు వారు ఆసక్తిగా లేరు. మండల వ్యాప్తంగా యాభై ఒక్క ప్రభుత్వ బడులను అమ్మ-ఆదర్శ పాఠశాల పథకానికి ఎంపిక చేయగా, విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని కాశీనగరం పాఠశాలను ప్రక్కన బెట్టారు. దీంతో మొత్తం యాభై పాఠశాలల్లో ఈ పనులు జరగాల్సి ఉంది. యూ-డైస్ నివేదిక ఆధారంగా పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన పనులను గుర్తించగా, పలు చోట్ల అవసరాల ప్రాధాన్యత క్రమాన్ని ప్రక్కన బెట్టి అనవసరమైన పనులను మంజూరు చేశారు. పోలింగ్ బూత్‌లున్న పాఠశాలల్లోనూ మే 10 లోగా, మిగతా వాటిలో మే 30 వరకు పనులు పూర్తవ్వాల్సి ఉంది. ఐతే గత మన ఊరు-మన బడి పథకంలో పనులు చేసి బిల్లులందక ఇబ్బందులు పడుతున్న కాంట్రాక్టర్లు మరో మారు అమ్మ-ఆదర్శలో పనులు చేపట్టేందుకు వెనుకడుగు వేస్తున్నారు.

51 పాఠశాలలకు రూ1.56 కోట్లు కేటాయింపు!

అమ్మ-ఆదర్శ ఈజీఎస్ పథకాల ద్వారా మండలంలోని యాభై ఒక్క పాఠశాలలకు రూ.1.56 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. వీటిలో కేవలం ఐదు పాఠశాలల్లో ఈజీఎస్ నిధులు, నలభై ఆరు పాఠశాలలకు అమ్మ-ఆదర్శ పథకంలో నిధులు కేటాయించారు. తాగునీరు, మైనరు రిపేర్లు, మరుగుదొడ్ల ఆధునీకరణ, మరమత్తులు, విద్యుద్దీకరణ, బాలికల మరుగుదొడ్ల పనులను చేపట్టాల్సి ఉంది. కాశీనగరం పాఠశాలలో విద్యార్థులు తక్కువగా ఉండడంతో ఆ పాఠశాలను పక్కన బెట్టారు. పర్ణశాల జెడ్పీహెచ్‌ఎస్‌కు అధికంగా రూ10.70లక్షల పనులు మంజూరవగా, కొన్ని పాఠశాలలకు అత్యల్పంగా రూ1.35లక్షలను కేటాయించారు. దీంతో యాభై పాఠశాలల్లో మొత్తం రూ1.55 కోట్ల పనులు జరగాల్సి ఉంది.

ముందుకు రాని కాంట్రాక్టర్లు!

పాఠశాల హెచ్‌ఎం, స్థానిక ఎస్‌హెచ్‌జీ గ్రూపుల తీర్మానం మేరకు ఎస్‌హెచ్‌జీ గ్రూపులో సభ్యులెవరైనా పనులు చేయొచ్చు. లేదంటే తీర్మానం మేరకు ఇతరులకు కాంట్రాక్టు ఇవ్వొచ్చు. ఎస్‌హెచ్‌జీ గ్రూపుల్లో సభ్యులు ఆర్థికంగా బలంగా లేకపోవడంతో పనులు చేసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. మరి కొన్ని చోట్ల హెచ్‌ఎంలు ముందస్తుగా పెట్టుబడి పెట్టేందుకు సుముఖత వ్యక్తం చేస్తున్నట్లు కనబడుతోంది. ఐతే నిర్మాణ పనులకు సంబంధించి పాఠశాలల ఖాతాల్లో నిధులు లేకపోవడంతో నిర్మాణ పనులు మొదలవలేదు. పనులు సకాలంలో పూర్తి చేయించడం మా వల్ల కాదంటూ ఇప్పటికే కొన్ని పాఠశాలల హెచ్‌ఎంలు, ఎస్‌హెచ్‌జీ కమిటీలు ఎంఆర్‌సీ కార్యాలయానికి తీర్మానాలు పంపినట్లు తెలుస్తోంది.

అవసరం లేని పనుల కేటాయింపు!

యూ-డైస్ నివేదిక ఆధారంగా పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రూపకల్పన చేశారు. కాగా పలుచోట్ల అవసరం లేని పనులను కేటాయించారు. ఉదాహరణకు దబ్బనూతల పాఠశాలకు డైనింగ్ హాలు, ప్రధాన గేటు అవసరం కాగా, అక్కడ తాగునీరు, విద్యుద్దీకరణ, గదులు, మరుగుదొడ్ల మరమత్తుల పనులను కేటాయించారు. అలాగే అచ్యుతాపురం పాఠశాలకు తాగునీటి అవసరం లేకపోయినప్పటికీ, దాని కోసం రూ.లక్ష నిధులను కేటాయించారు. మండలంలోని పలు పాఠశాలల్లో సరైన అవసరం లేని పనులను మంజూరు చేశారు.

తల పట్టుకుంటున్న అధికారులు

సకాలంలో పనులు పూర్తవ్వకపోతే కఠిన చర్యలుంటాయనే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దిక్కుతోచని ఇంజనీరింగ్‌శాఖ అధికారులు,



అవసరం లేని పనులు మంజూరైన పాఠశాల

హెచ్‌ఎంలు తలలు పట్టుకుంటున్నారు. అమ్మ-ఆదర్శ పథకంలో భాగంగా పాఠశాలల్లో అభివృద్ధి పనుల కోసం హెచ్‌ఎం, ఎస్‌హెచ్‌జీ గ్రూపులు కలిసి బ్యాంకు ఖాతాలను తెరిచారు. మంజూరైన పనుల కోసం బ్యాంకు ఖాతాల్లో ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం జమచేయలేదు. పనులు చేపట్టాలని కాంట్రాక్టర్లను బ్రతిమిలాడుతున్నప్పటికీ, గత ప్రభుత్వంలో మన ఊరు-మనబడిలో బిల్లులందని చేదు అనుభవంతో వాళ్లు దూరంగా ఉంటున్నారు. ఒకవేళ యాభై పాఠశాలల్లో నిర్మాణ పనులు ఒక్కసారిగా మొదలైతే ఇంజనీరింగ్ శాఖ అధికారులపై పర్యవేక్షణా భారం పడనుంది. దీంతో నిర్మాణ పనులు నాసిరకంగా ఉండే అవకాశాలున్నాయి. గతంలో ఏ ప్రయోజనం లేని క్రీడా ప్రాంగణాల బోర్డుల ఏర్పాటులా ఈ పథకం కూడా తయారయ్యే పరిస్థితి ఉందనే అభిప్రాయాలు వెలువడుతున్నాయి.

హెచ్‌ఎం ఏమంటున్నారంటే..

నిధుల కొరత కారణంగా అమ్మ-ఆదర్శ పాఠశాల పథకం పనులు చేపట్టడానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. కాంట్రాక్టు పనులు చేసే ఆర్థిక స్థోమత ఎస్‌హెచ్‌జీ గ్రూపుల వద్ద లేదు. మంజూరైన నిధుల్లో కనీసం ఇరవై ఐదు శాతాన్ని బ్యాంకు ఖాతాల్లో జమచేస్తే పనుల్ల ఎంతో కొంత పురోగతి కన్పించేదని దబ్బనూతల ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం ఐజపాన్‌రావు అభిప్రాయపడ్డారు.

మలేరియా పట్ల అప్రమత్తంగా ఉండాలి

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 25: మలేరియా పీడిత గ్రామాలు, గిరిజన గ్రామాల్లో మలేరియా కేసులు నమోదు కాకుండా క్షేత్రస్థాయి సిబ్బంది అంతా అప్రమత్తంగా ఉండాలని పీహెచ్‌సీ వైద్యులు రాందాస్, మధులిక అన్నారు. మండలంలోని వినాయకపురం, గుమ్మడివల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని నిర్వహించారు. వైద్యసిబ్బంది ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో వైద్యులు మాట్లాడారు. కార్యక్రమంలో వైద్యులు దీపక్‌రెడ్డి, సబ్‌యూనిట్ అధికారి ఆజ్మీర వెంకటేశ్వరరావు, ఆరోగ్య పర్యవేక్షకులు శ్రీనివాస్‌తో పాటు హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్‌ఎంలు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

దోమకాటువల్ల అనేక వ్యాధులు

దమ్మపేట: దోమకాటువలన మలేరియాతో పాటు ఫైలేరియా, బోదకాలు, మెదడువాపు వంటి అనేక వ్యాధులు సంక్రమిస్తాయని ప్రజలు వీటిపై అప్రమత్తంగా ఉండాలని దమ్మపేట పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ మణిదీప్ అన్నారు. గురువారం పీహెచ్‌సీలో మలేరియా డే సందర్భంగా సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు దోమల నివారణపట్ల జాగ్రత్తలు పాటిస్తే వ్యాధులు సంక్రమించకుండా చూసుకోవచ్చునన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు భద్రకాళి, రామారావు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

మణుగూరులో ప్రదర్శన

మణుగూరు: మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని నిర్వహించారు. మలేరియాపై అవగాహన కల్పిస్తూ సిబ్బంది ప్రదర్శన చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిల్వ నీటిని పారబోయాలి. వారానికి ఓ రోజైనా డ్రై డే కార్యక్రమాలను చేపట్టాలని వైద్యులు శివకుమార్ తెలిపారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ పిలుపు మేరకు 2030 సంవత్సరం నాటికి మలేరియా నిర్మూలనకు అంతా కలసి పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఎంవో గొంది వెంకటేశ్వర్లు, ఎస్‌యూఓ లింగ్యా నాయక్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలి

పినపాక: దోమల నివారణకు పటిష్ఠమైన చర్యలను తీసకోవాలని ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి రోగులను గుర్తించి వారికి వైద్య సేవలందించాలని డాక్టర్ దుర్గాభవానీ సూచించారు. గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని పినపాక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గ్రామ పంచాయతీ సిబ్బందితో సమన్వయం అవుతూ చర్యలను చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయానికి, పశుపోషణకు విడదీయలేని బంధం

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 25: వ్యవసాయానికి, పశుపోషణకు విడదీయలేని బంధం ఉంటుందని, రైతులు పంటల సాగుతో పాటు అనుబంధంగా పశుపోషణ చేపట్టినట్లయితే అదనపు ఆదాయంతో పాటే తమ అవసరమైన పాలు, పెరుగు లభించటంతో పాటు భూములకు కావాల్సిన సేంద్రీయ ఎరువులు కూడా లభిస్తాయని అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ హేమంత్‌కుమార్ అన్నారు. మండలంలోని నారాయణపురంలో వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో జరుగుతున్న ఎన్‌ఎస్‌ఎస్ శిబిరంలో భాగంగా గురువారం పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో పశువైద్యురాలు స్వప్న పశువులకు వివిధ రకాల పరీక్షలు చేసి మందులు అందించారు. పశువులు, మేకలు, గొర్రెలకు టీకాలు వేశారు. అనంతరం జరిగిన సమావేశంలో వైద్యురాలు స్వప్న పశుపోషణలో జాగ్రత్తలు, అధిక పాల దిగుబడికి తీసుకోవాల్సిన చర్యలు, వేసవి కాలంలో పశువులకు వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కలిగించారు. సాయంత్రం వయ్యారిభామ కలుపు సమగ్ర యాజమాన్యంపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో సేవాపథకం అధికారులు డాక్టర్ రాంప్రసాద్, రెడ్డిప్రియ, రమేశ్, అధ్యాపకులు జగదీశ్వర్, అస్లాం, రైతులు, గ్రామపెద్దలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలి

జూలూరుపాడు, ఏప్రిల్ 25: త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి గెలుపునకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్, ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూధన్‌రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు గురువారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ శ్రేణులు ప్రత్యేక వాహనాల్లో ఖమ్మం తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐదు గ్యారెంటీలను ప్రజలకు తెలియచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు యండపల్లి చిట్టిబాబు, గాదె కృష్ణయ్య, వేల్పుల నర్సింహారావు, పోతురాజు నాగరాజు, పుల్లయ్య, లచ్చునాయక్, నవీన్ రాథోడ్, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శిగా కాపు కృష్ణ



రుద్రంపూర్, (సింగరేణి) ఏప్రిల్ 25: తెలంగాణ బొగ్గుగని కార్మికసంఘం (టీబీజీకేఎస్) ప్రధాన కార్యదర్శిగా కాపు కృష్ణను నియమించారు. బుధవారం గోదావరిఖనిలో జరిగిన టీబీజీకేఎస్ సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీని ఎంపికచేసినట్లు కాపు కృష్ణ గురువారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడిగా మిర్యాల రాజిరెడ్డిని ఎంపిక చేశామని త్వరలోనే సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాల్లో నూతన కమిటీలను నియమించడంతోపాటు సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధానమైన సమస్యలపై పోరాటాలు నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు.

నష్టపరిహారం అందేలా చర్యలు

కరకగూడెం, ఏప్రిల్ 25: ఇటీవల కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన ధాన్యం పంట రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు చేపడుతున్నామని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి బాబురావు తెలిపారు. గురువారం మండలంలోని మోతే, అనంతారం గ్రామాలలో ఇటీవల కురిసిన అకాల వర్షానికి నష్టపోయిన పొలాలను రైతులతో కలిసి పరిశీలించిన ఆయన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. అనంతరం భట్టుపల్లి, కరకగూడెంలోని పలు ఎరువుల షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అకాల వర్షానికి నష్టపోయిన రైతుల వివరాలు ప్రభుత్వానికి నివేదిక పంపించి నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు ఎవరూ అధైర్య పడవద్దని వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. పంట నష్టం అంచనా వేసి, ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవోలు ఛటర్జీ, వెంకటేశ్వర్లు, రామ శివరావు, జిల్లా టెక్నికల్ వ్యవసాయ అధికారి సాయి నారాయణ, ఏఈవోలు ప్రశాంత్, అనిల్ పాల్గొన్నారు.

సాయి మందిరంలో మజ్జిగ పంపిణీ

భద్రాచలం, ఏప్రిల్ 25: భద్రాచలంలోని సాయిబాబా మందిరంలో గురువారం బాబా వారికి అభిషేకం, అర్చన నిర్వహించారు. అలాగే ఆలయ మాజీ అధ్యక్షుడు దివంగత మాగంటి సూర్యం పేరున వారి కుటుంబ సభ్యులు వేసవి కాలం దృష్ట్యా బాబా ఆలయానికి విచ్చేస్తున్న భక్తులకు బటర్ మిల్క్ ప్యాకెట్లు అందించారు. అనంతరం మధ్యాహ్నం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ కోశాధికారి కుంచాల రమేష్, అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

డ్రైవర్ కుటుంబానికి రూ.65వేలు వితరణ

ఇల్లెందుటౌన్, ఏప్రిల్ 25: సింగరేణిలో కాంట్రాక్టు డ్రైవర్‌గా పని చేస్తున్న ప్రసాద్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబానికి ఇఫ్టూ అనుబంధ ప్రగతిశీల అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గురువారం రూ.65వేలు అందచేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన ప్రసాద్ జీఎం కార్యాలయంలో డ్రైవర్‌గా పని చేస్తూ గుండెపోటుతో మృతి చెందడంతో ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిందని ఈ సందర్భంగా ఇఫ్టూ నాయకులు యాకూబ్‌షావలి ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కుటుంబాన్ని ఆదుకోవడం తమ బాధ్యతగా భావించి, ఈ వితరణ అందజేస్తున్నామని తెలిపారు. ఆ కుటుంబానికి ఎళ్లవేళలా అండగా నిలుస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు డ్రైవర్లు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

చెక్‌పోస్టును పరిశీలించిన వ్యయ పరిశీలకుడు

అశ్వారావుపేట, ఏప్రిల్ 25: ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు శంకరానంద్ గురువారం అశ్వారావుపేటలోని సరిహద్దులో ఏర్పాటు చేసిన ఎన్నికల చెక్‌పోస్టును పరిశీలించారు. ఈ సందర్భంగా చెక్‌పోస్టులో రికార్డులను తనిఖీ చేసి సిబ్బందితో మాట్లాడారు. తనిఖీ చేసే సిబ్బంది 24 గంటలు నిఘా ఏర్పాటు చేయాలని, ఎన్నికలకు సంబంధించిన డబ్బు, మద్యం ఇతర గిఫ్ట్‌లు పట్టుబడిన సమయంలో తక్షణమే సీజ్ చేయాలని ఆదేశించారు. ఎన్నికలకు సంబంధించిన పోటీ చేయు అభ్యర్థులు ఖర్చు ఎప్పటికప్పుడు జమా రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. అనుమతులు పొందిన వాహనాలను మాత్రమే ప్రచారానికి ఉపయోగించాలని తెలిపారు. అనుమతులు లేకుండ అభ్యర్థులు సభలు, ర్యాలీలు నిర్వహించరాదని, వీటిపై సిబ్బంది నిత్యం నిఘాను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.



అధికారులతో మాట్లాడుతున్న వ్యయ పరిశీలకుడు

ఆలయానికి రహదారి నిర్మాణం

జూలూరుపాడు, ఏప్రిల్ 25: మండలంలోని కాకర్ల గ్రామంలోని పాలగుట్టపై ఉన్న శ్రీసంతాన వేణుగోపాలస్వామి ఆలయానికి రూ.47లక్షల నిధులతో సీసీ రహదారి నిర్మాణాన్ని చేపడుతున్నట్లు ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్‌కుమార్ తెలిపారు. గురువారం రహదారి నిర్మాణ పనులను తిరిగి పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం గుట్టకింద నుంచి పైన ఉన్న ఆలయం వరకు రహదారి నిర్మాణానికి ఏడాది క్రితం రూ.42లక్షలు మంజూరు కాగా ఇటీవల మరో రూ.5లక్షల నిధులు మంజూరైనట్లు తెలిపారు. రహదారి నిర్మాణ పనులు వేగవంతం అయ్యేందుకు సహకరించిన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్‌కు, వివిధ రాజకీయ పార్టీల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రహదారి నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్‌చైర్మన్ చీమలపాటి భిక్షం, మాజీ సర్పంచ్ బాణోత్ రమాదేవి, గ్రామస్తులు రాచబంటి కృష్ణారావు, వెంకయ్య, రమేష్, కోటేశ్వరరావు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో 'లిటిల్ ఫ్లవర్స్' సత్తా



భద్రాచలం, ఏప్రిల్ 25: ఇంటర్ ఫలితాలలో అఖండ విజయాన్ని అందుకున్న లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు జేఈఈ ఫలితాల్లోనూ సత్తా చాటి ఉమ్మడి జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచారు. గురువారం విడుదల చేసిన ఎన్‌టీఏ జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాల్లో భద్రాచలానికి చెందిన లిటిల్ ఫ్లవర్స్ జూనియర్ కళాశాల బాలికలు తమ సత్తా చాటి ఉత్తమ ర్యాంకులను కైవసం చేసుకున్నారు. సాహితి 76.75 శాతం మార్కులతో 5756 ర్యాంకు సాధించారు. అలాగే భూక్య నిహారిక 67.41 శాతం మార్కులతో 9722 ర్యాంకును సాధించి రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచారు. ఉత్తమ ర్యాంకులను సాధించిన విద్యార్థులను లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల డైరెక్టర్ మాగంటి ప్రసాద్‌బాబు, డైరెక్టర్, ప్రిన్సిపాల్ మాగంటి రమేష్‌బాబు అభినందించారు.

సమాజ సేవే లక్ష్యంగా చదువులో రాణించాలి

అశ్వాపురం, ఏప్రిల్ 25: సమాజసేవే లక్ష్యంగా యువత ఉన్నత చదువుల్లో రాణించాలని మణుగూరు డీఎస్పీ వంగా రవీందర్‌రెడ్డి అన్నారు. ఇంటర్‌లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆయన సన్మానించారు. అశ్వాపురానికి చెందిన గుర్రం రోహిత్‌కుమార్ ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 986 మార్కులు, షేక్ రుబీనా ఇంటర్ మొదటి సంవత్సరంలో 467 మార్కులతో రాష్ట్రస్థాయి ప్రతిభ కనబర్చటంతో వారిని డీఎస్పీ శాలువాలతో సన్మానించి స్వీట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. కష్టపడి చదివి అన్ని రంగాల్లోనూ రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ఉత్తములుగా తయారుకావడం వల్ల తల్లిదండ్రులకు, విద్య నేర్పిన కళాశాలకు మంచి పేరు తేవాలని సూచించారు. ఇంటర్ విద్య జీవితంలో ఒక మలుపని, అందులో రాణించడం అభినందనీయమన్నారు. ఇందుకు కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐ అశోక్‌రెడ్డి, మణుగూరు ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



విద్యార్థులతో డీఎస్పీ రవీందర్‌రెడ్డి

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి

పాల్వంచ, ఏప్రిల్ 25: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని ఏఐటియుసీ రాష్ట్ర అధ్యక్షుడు యూసుఫ్ అన్నారు. గురువారం పాల్వంచ చంద్ర రాజేశ్వరరావు భవన్‌లో జిల్లా అధ్యక్షుడు బండి నాగేశ్వరరావు అధ్యక్షతన ఏఐటీయుసీ భద్రాద్రి జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ నేతృత్వంలోని మోదీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేసి దుర్మార్గమైన పాలన చేస్తోందని అన్నారు. ఈ ప్రైవేటు విధానం వల్ల ప్రభుత్వ ఉద్యోగాలు లేని దుస్థితిని ప్రజలు అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 44 కార్మిక చట్టాలలో మార్పులు చేసి ప్రైవేటు కంపెనీలకు అనుకూలంగా వాటిని మార్చి కార్మికుల నడ్డి విరిచింది మోదీ ప్రభుత్వమని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో మోదీ ప్రభుత్వాన్ని ఓడించకపోతే కార్మికులందరూ ప్రైవేటు ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులుగా మిగిలిపోవాల్సిందేనని అన్నారు. ప్రజా, కార్మిక వ్యతిరేక ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, సీపీఐ నాయకులు ముత్యాల విశ్వనాథం, ఏఐటీయూసీ నాయకులు ప్రసాద్, సారయ్య, జమలయ్య, నగేష్, లక్ష్మీనారాయణ, వెంకట్, మల్లిఖార్జున్, పూర్ణచంద్రరావు, వీరాస్వామి, నజీర్ పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న యూసుఫ్

'ఏలూరి' ఆశయ సాధనకు కృషిచేయాలి

ఇల్లెందుటౌన్, ఏప్రిల్ 25: రైతు కూలీల హక్కుల సాధనకోసం వారిపక్షాన నిలిచి పోరాడిన సీపీఎం నేత ఏలూరి లక్ష్మీనారాయణ ఆశయ సాధన కోసం పని చేయాలని సీపీఎం రాష్ట్ర నాయకులు పి.సోమయ్య పిలుపునిచ్చారు. గురువారం ఇల్లెందు సీపీఎం కార్యాలయంలో ఏలూరి లక్ష్మీనారాయణ 32వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూస్వాముల భూములను, పోడుభూములను గిరిజనులు, పేదలకు పంచిన ఘనత ఏలూరి లక్ష్మీనారాయణకే దక్కుతుందని కొనియాడారు. ఈ సభలో మండల కార్యదర్శి అబ్దుల్ నబీ, తాళ్లూరి కృష్ణ, శంకర్, మన్నెం మోహన్‌రావు, మునిగంటి లక్ష్మి, ఆర్‌బీజే. రాజు, బత్తిని సత్యనారాయణ, నల్లి నర్సయ్య, ఎం. వీరయ్య, హుస్సేన్, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి వేసవి శిక్షణ ప్రారంభం

ఇల్లెందుటౌన్, ఏప్రిల్ 25: సింగరేణి ఇల్లెందు ఏరియా ఆధ్వర్యంలో ఉద్యోగుల పిల్లల కోసం వేసవి క్రీడాశిక్షణ శిబిరాన్ని గురువారం ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ ప్రారంభించారు. స్థానిక 24 ఏరియా స్టేడియంలో ఈ శిబిరాన్ని నెలరోజులపాటు కొనసాగించనున్నారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణిలో పని చేస్తున్న ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వారి పిల్లలకు ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్ క్రీడల్లో శిక్షణ ఇస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం మల్లారపు మల్లయ్య, అధికారుల సంఘం అధ్యక్షులు శివప్రసాద్, డీజీఎం పర్సనల్ జీవీ. మోహన్‌రావు, సీనియర్ పర్సనల్ అధికారి సాయిస్వరూప్, గుర్తింపు సంఘం నుంచి కిషోర్, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షులు జె.వెంకటేశ్వర్లు, పి.నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు: ఏఆర్‌వో

జూలూరుపాడు, ఏప్రిల్ 25: పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అసౌకర్యం కలగకుండ ఏర్పాట్లు చేయాలని జిల్లా అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి (ఎఆర్‌వో) సత్యప్రసాద్ సిబ్బందికి సూచించారు. గురువారం ఆయన మండలంలోని గుండెపూడి,నల్లబండబోడు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. వసతులను పరిశీలించారు. విద్యుత్, ఫ్యాన్లు, మరుగుదొడ్లు తదితరాలను పరిశీలించారు. ఫోన్‌సిగ్నల్స్ వస్తాయా.. ఏ నెట్‌వర్క్ అందుబాటులో ఉంటుందని తహసిల్దార్ స్వాతి బింధును ఆయన అడిగి తెలుసుకున్నారు. రెండుపోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్ల వివరాలను తెలుసుకున్నారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 13వ తేదీన పార్లమెంట్ ఎన్నికలు నిర్వహిస్తుండటంతో పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలను కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో పోలింగ్ సమయంలో ఓటర్లు ఉదయం పూటే పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓట్లు వేయాలని కోరారు. ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సెక్టార్ అధికారి హరికృష్ణ, తహసిల్దార్ స్వాతిబింధు, ఆర్‌ఐ తిరుపతిరావు, పంచాయతీ కార్యదర్శులు పద్మ, హారిక పాల్గొన్నారు.



గుండెపూడి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఏఆర్‌వో

కళాశాల ఔన్నత్యాన్ని చాటాలి

వీడ్కోలు సభలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్



విద్యార్థుల ఫొటో ఫ్రేమ్‌ను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్

మణుగూరుటౌన్, ఏప్రిల్ 25: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న విద్యార్థులు అభివృద్ధి చెంది బాధ్యాయుతమైన పౌరులగా కళాశాల ఔన్నత్యాన్ని చాటాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ ఆకాంక్షించారు. గురువారం కళాశాల ఆవరణలో జరిగిన ఫైనల్ ఇయర్ డిగ్రీ విద్యార్థుల వీడ్కోలు సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కళాశాలలో ఉన్న సౌకర్యాలను వినియోగించుకుని డిగ్రీ పూర్తి చేసుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. కళాశాల అభివృద్ధికి విద్యార్థుల సహకారం అవసరమని, ఈ విద్యా సంవత్సరంలో ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు కళాశాలలో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను, వారి విద్యాభివృద్ధికి అధ్యాపకులు అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అనిల్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

రేపు పీడీఎస్‌యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్

ఇల్లెందుటౌన్, ఏప్రిల్ 25: పీడీఎస్‌యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశం శనివారం కొత్తగూడెంలో నిర్వహించనున్నట్లు సంఘం జిల్లా కోశాధికారి జే.గణేష్ తెలిపారు. గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జనరల్ కౌన్సిల్ విజయవంతం కోసం ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల బీజేపీ పాలనలో దేశంలో ఉన్న అన్ని ప్రభుత్వ వ్యవస్థలను, రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేశారని ఆరోపించారు. ఈ సందర్భంగా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ క్రమంలో భవిష్యత్ విద్యార్థి ఉద్యమ కార్యచరణ కోసం జరిగే జనరల్ కౌన్సిల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు రాజు, ప్రవళిక, పూజ, నందిని, సిద్దు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు